

# దేశదేశాల హైకు

పెన్నా శివరామకృష్ణ

# దేశదేశాల హైకూ

పెన్నా శివరామకృష్ణ

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**DESADESALA HAIKU**
by
**Penna Sivarama Krishna**
Sai Nilayam Apts.,
Flat No. 203, Road No. 9
Venkateswara Colony,
Saroornagar, Hyderabad-35.
Phone: 94404 37200

©: Poet

First Edition: July 2009

*For Copies*
**Palapitta Books**
16-11-20/6/1/1,
403, Vijayasai Residency
Saleemnagar, Malakpet
Hyderabad - 500 036.
Ph.: 98487 87284

*Composed at*
**Akshara Creators**
AG-2, 'A' Block,
Mathrusri Apts.,
Hyderguda, Hyderabad
Phone: 040-2324 4088

Printed at
**Vipla Computer Services**
Nallakunta, Hyderabad-044

# ముందుగా ఒక్కమాట

నాకు ఇష్టమైన కవితా ప్రక్రియలలో హైకూ ఒకటి. హైకూతత్త్వాన్ని గూర్చి అధ్యయనం చేసే క్రమంలో ప్రపంచవ్యాప్తంగా వివిధ స్థలకాలాలకు, వివిధ భావజాలాలకు చెందిన కవులను హైకూ ప్రభావితం చేసిందని తెలుసుకొని ఆశ్చర్యపోయాను. వివిధ దేశాలలో, వివిధ భాషలలో రాయబడిన హైకూలు చదివి ఆనందించాను. నాకు బాగా ఆనందం కలిగించిన, ఆలోచనాత్మకమైన, గంభీరమైన కొన్ని హైకూలను కవిత్వాభిమానులకు పరిచయం చేయాలన్న కోరికే ఈ పుస్తక ప్రచురణకు మూలం. వివిధ భాషల హైకూల ఆంగ్లావాదాలనే నేను చదివాను. కనుక ఆంగ్లానువాదాల ఆధారంగానే అనువదించాను, అనుసృజించాను. ఒకటిరెండు చోట్ల మూలాలకు మెరుగు పెట్టడం కోసం కొంత స్వతంత్రించాను.

'ప్రపంచవ్యాప్త కవితా ప్రక్రియ హైకూ' వ్యాసరచనకు, హైకూల అనువాదాలకు అనేక ఆంగ్ల గ్రంథాలు, వ్యాసాలు, అనేక ఆంగ్ల హైకూ పత్రికలు ఉపయోగించాయి. ఆయా రచయితలకు, పత్రికల నిర్వాహకులకు కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు.

'ఎరుక' (2005) అనే నా సాహిత్య వ్యాసాల సంపుటిలో ప్రచురింపబడిన 'హైకూ-స్వరూప స్వభావాలు' అనే వ్యాసం, పాఠకుల సౌకర్యం కోసం ఈ పుస్తకంలో పునర్ముద్రింపబడింది.

ఈ పుస్తకం చివర కొందరు కవుల వివరాలు ఇచ్చాను. కొందరు కవుల వివరాలు దొరకలేదు. నేను సేకరించిన కవుల వివరాలన్నింటినీ ఇస్తే, అదే ఒక పుస్తకమవుతుంది. అందువల్ల కొందరు రచయితల వివరాలను మాత్రమే క్లుప్తంగా చేర్చాను.

భవదీయుడు
**పెన్నా శివరామకృష్ణ**

# అనుక్రమణిక


| | | | |
|---|---|---|---|
| ★ | ప్రపంచవ్యాప్త కవితా ప్రక్రియ - హైకూ | ... | viii |
| ★ | హైకూ - స్వరూప స్వభావాలు | ... | xx |
| 1. | జపనీయ హైకూ | | |
| | బషో | ... | 29 |
| | యొస బూసన్ | ... | 33 |
| | కొబయషి ఇస్సా | ... | 35 |
| | మసవొక షికి | ... | 38 |
| 2. | మరికొన్ని జపనీయ హైకూ | ... | 42 |
| 3. | అమెరికన్ హైకూ | ... | 45 |
| 4. | ఆఫ్రికన్ - అమెరికన్ (రిచర్డ్ రైట్) హైకూ | ... | 51 |
| 5. | రష్యన్ హైకూ | ... | 54 |
| 6. | ఆస్ట్రేలియన్ హైకూ | ... | 57 |
| 7. | క్రొయేషియన్ హైకూ | ... | 59 |
| 8. | కవయిత్రుల హైకూ | ... | 62 |
| 9. | కార్పొరేట్ హైకూ | ... | 66 |
| 10. | బల్గేరియన్ హైకూ | ... | 68 |
| 11. | రొమేనియన్ హైకూ | ... | 69 |
| 12. | ఆఫ్రికన్ హైకూ | ... | 71 |
| 13. | పోర్చుగీసు హైకూ | ... | 72 |
| 14. | దేశదేశాల హైకూ | ... | 73 |
| 15. | భారతీయాంగ్ల హైకూ | ... | 80 |
| 16. | హిందీ హైకూ | ... | 84 |
| 17. | తమిళ హైకూ | ... | 86 |
| 18. | కన్నడ హైకూ | ... | 88 |

# జపనీయ హైకూ

## మత్సువో బషో

రాలుతున్న తుహిన కణాలతో
ఈ నశ్వర ప్రపంచాన్ని
కడగాలని ఉంది

మేఘాలు
విరామాన్నిస్తున్నాయి -
చంద్ర దర్శకులకు

*గాలిలో గర్వంగా విహరిస్తూ*
*పెద్ద గడ్డిపరక*
*ఓహ్! తూనీగ!*

కొంగల కాళ్ళు
పొట్టివైనాయి!
వేసవి వాన

ఏళ్ళు గడిచే కొద్దీ
కోతి ముఖం మీద
కోతి మాస్క్

పగటి వెలుగులో
మిణుగురు:
ఒక సాధారణ కీటకం

ధ్వని చెదిరిపోతున్నకొద్దీ
పూల సౌరభం ఎగసి వస్తున్నది:
సాయంత్రం గుడిగంట

హేమంతంలో ఎండ:
గుర్రం మీద
ఘనీభవించిన నా నీడ

వచ్చి చూడలేవా?
'కిరి' చెట్టుకు వేలాడుతూ
ఒకే ఒక్క ఆకు

నది పొంగు-
గోడల్ని, ఇళ్ళను రూపుమాపింది:
తీరాల్లేని వంతెనలు

నేను దేశద్రిమ్మరిని-
అదే నా పేరు కానివ్వండి-
చలికాలపు వర్షం

యాత్రలో తీవ్ర అస్వస్థత
విశాల మైదానాలను
దాటుతున్నట్లు కలలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2404**

* * *